**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 81 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 3 జూలై 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


### కార్పొరేట్ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో

# సేవలు అందించాలి

### సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

- నెలకు ఒకసారైనా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవ చేయాలని విజ్ఞప్తి
- ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచినట్లు వెల్లడి
- రూ.3 వేల కోట్లతో ఉస్మానియాకు కొత్త భవనం, నిమ్స్‌లో మరో 2 వేల పడకలు
- డిసెంబర్ 9 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 7 వేల పడకలతో కొత్త ఆసుపత్రులు




**హైదరాబాద్, జూలై 2 (ప్రభాత ఉదయం)**

కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు తమ సామాజిక బాధ్యతగా ఏడాదికి కనీసం ఒక నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు సేవలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సామాన్య ప్రజలకు సేవ చేయడం ద్వారా వైద్య వృత్తిలో గొప్ప అనుభూతి, ఆత్మ సంతృప్తి లభిస్తాయని ఆయన అన్నారు.బుధవారం నాడు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆసుపత్రి నూతన విభాగాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే ప్రాణాలు పోతాయనే అపోహను ప్రజల నుంచి తొలగించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు.వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి 30 ఎకరాల స్థలంలో రూ. 3 వేల కోట్ల వ్యయంతో అధునాతన భవనాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు. అలాగే, నిమ్స్‌లో మరో 2 వేల పడకల విభాగాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. వీటితో పాటు వరంగల్, అల్వాల్, ఎల్‌బీ నగర్, సనత్‌నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఆసుపత్రులతో కలిపి వచ్చే డిసెంబర్ 9 నాటికి రాష్ట్రంలో కొత్తగా 7 వేల పడకలను అందుబాటులోకి ..మిగతా 2లో



### తగిన యూరియా

# కేటాయించండి

### కేంద్రానికి లేఖ రాసిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జూలై 2 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రానికి సరిపడేంత యూరియాను కేటాయించాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. యూరియా కొరతను అధిగమించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి జగత్ ప్రకాశ్‌నడ్డాకు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు మంత్రి లేఖలు రాశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రాష్ట్రంలో యూరియా అవసరం అంతకంతకు పెరిగిపోయిందని తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి రాష్ట్రానికి 5 లక్షల మెట్రిక్ టన్నుల కోటాను కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిందని.. అందులో ఇప్పటి వరకు 3.06 లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయిందని చెప్పారు.అరకొర సరఫరా కారణంగా రాష్ట్రంలో దాదాపు ..మిగతా 2లో

### మృతుల కుటుంబాలకు


# కోటి పరిహారం

- అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం
- క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే
- ప్రమాదంలో 40 మంది మృతి.. 33 మందికి గాయాలు
- ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం
- కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన



**సంగారెడ్డి, జూలై 2 (ప్రభాత ఉదయం)**

పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత ..మిగతా 2లో



# అసెంబ్లీలో చర్చకు మేం సిద్ధం

### బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి.. సిఎం రేవంత్‌కు హరీష్ రావు సవాల్

**హైదరాబాద్, జూలై 2 (ప్రభాత ఉదయం)**

బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుసవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణభవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను ..మిగతా 2లో

### మేడారం సమ్మక్క జాతర

# తేదీలు ఖరారు

### జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర



**ములుగు, జూలై 2 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. మేడారం మహా జాతర 2026 తేదీలను కోయ పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరుగనుంది.మేడారంలో 2026లో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతర తేదీలను పూజారులు ఖరారు చేశారు. జాతర తేదీలను పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ప్రకటించారు. బుధవారం మేడారంలోని ఎండోన్‌మెంట్ కార్యాలయంలో పూజారులు, పుర ప్రజలు ..మిగతా 2లో



### ఉధృతంగా ప్రవహిస్తున్న

# బియాస్ నది

### హిమాచల్‌లో భారీ వర్షాలు

### 51 మంది మృతి చెందినట్లు ప్రకటన

**చండీఘడ్, జూలై 2 (ప్రభాత ఉదయం)**

హిమాచల్‌ప్రదేశ్ లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి.ఈ వర్షాకాల సీజన్‌లో ఇప్పటి వరకూ 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు.భారీ వర్షాలకు హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో బియాస్ నది ఉప్పొంగి ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. చండీగఢ్-మనాలీ హైవేలోని మండి-మనాలీ మార్గంలో అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొండచరియలు విరిగిపడిన కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. రాష్ట్రంలోని ప్రధాన నదులకు వరద ప్రవాహం పెరిగింది. పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. అనేక రోడ్లు ..మిగతా 2లో

# కార్పొరేట్ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు అందించాలి

మొదటి పేజీ తరువాయి...

తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు వివరించారు.

**కొత్త వేదిక ఏర్పాటుకు సూచన**

కార్పొరేట్ రంగంలో, విదేశాల్లో స్థిరపడిన వైద్యులు రాష్ట్రంలో సేవలు అందించాలనుకున్నా, అందుకు సరైన వేదిక లేదని ముఖ్యమంత్రి అన్నారు. "అమెరికాలో స్థిరపడిన మన రాష్ట్ర వైద్యులు ఇక్కడికి వచ్చినప్పుడు వారి సేవలను వినియోగించుకోవడానికి ప్రస్తుతం ఒక ప్లాట్‌ఫామ్ లేదు. అలాంటి వారికోసం ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించాం" అని ఆయన తెలిపారు. ఈ వేదిక ద్వారా కార్పొరేట్ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులతో అనుసంధానమై పేదలకు సేవ చేసే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

**ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత**

ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు తాము అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)




కింద ఇప్పటివరకు రూ. 1,400 కోట్లు పేదల వైద్యం కోసం ఖర్చు చేశామన్నారు. విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, బడ్జెట్‌లో వైద్య రంగానికి రూ. 11,500 కోట్లు, విద్యారంగానికి రూ. 21 వేల కోట్లు కేటాయించామని వివరించారు.

**మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లో ఉన్న కోటి మంది మహిళల ఆరోగ్య వివరాలతో హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల్లో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, నివారణ చర్యల్లో భాగంగా వారందరికీ ప్రత్యేక ఐడీ నంబర్‌తో కూడిన హెల్త్ కార్డులు జారీ చేస్తామని అన్నారు.

క్యాన్సర్ చికిత్సలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌లో ఆరోగ్య రంగానికి ఒక ప్రత్యేక అధ్యాయాన్ని కేటాయించామని, డాక్టర్ నాగేశ్వర రెడ్డి వంటి నిపుణుల భాగస్వామ్యం కూడా తీసుకుంటామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఏఐజీ ఆసుపత్రి సేవలను ముఖ్యమంత్రి అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా 65 దేశాల నుంచి రోగులు చికిత్స కోసం ఏఐజీకి రావడం రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. మన నర్సులకు జపాన్‌లో మంచి డిమాండ్ ఉన్నందున, వారికి జపనీస్ భాషలో శిక్షణ ఇప్పించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.



## తగిన యూరియా కేటాయించండి

మొదటి పేజీ తరువాయి...

1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తాజాగా జులై నెలకు నిర్దేశిరచిన సప్లై ప్లాన్ ప్రకారం రాష్ట్రానికి 1.60 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందన్నారు. కానీ అందులో 60 శాతం ఇంపో÷-టగ్గ÷డ్? యూరియాను కేటాయించటం ఆందోళన కలిగిస్తోందని లేఖలో పేర్కొన్నారు. దిగుమతుల ద్వారా రాష్ట్రానికి రావాల్సిన యూరియా సకాలంలో రాష్ట్రానికి చేరుకునే పరిస్థితి లేదని, ఇప్పటి వరకు ఆ యూరియాను రవాణా చేసేందుకు అవసరమైన నౌకల కేటాయింపు జరగలేదని లెటర్‌లో ప్రస్తావించారు. దీంతో ఖరీఫ్‌పంటలకు అనువైన సమయంలో యూరియా కొరత రైతులను ఆందోళనకు గురి చేస్తోందని మంత్రి తుమ్మల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. యూరియా సరఫరాపై కేంద్రం తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జులై నెలకు కేటాయించిన 0.97 లక్షల మెట్రిక్ టన్నుల ఇంపోర్టెడ్ యూరియాకు నౌకలను కేటాయించాలని కోరారు. ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి తెలంగాణకు స్వదేశీ యూరియా సరఫరాను 30,800 టన్నుల నుంచి 60,000 టన్నులకు పెంచాలని వినతి చేశారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు తలెత్తిన యూరియా లోటును భర్తీ చేయడానికి అదనపు కోటాను కేటాయించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లేఖలో కోరారు.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

మొదటి పేజీ తరువాయి...

కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. ప్రమాదంపై స్టాక్ ఎక్ఛేంజ్ కు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక సిగాచి కంపెనీపై 4 సెక్షన్ల కింద కేసు నమోదైంది. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.



## నేరాలు చేస్తే అమెరికా పౌరులైనా వదలం

మొదటి పేజీ తరువాయి...

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తీవ్రమైన నేరాలకు పాల్పడే అమెరికా పౌరులను కూడా దేశం నుంచి బహిష్కరించాలనే కొత్త ఆలోచనను ఆయన తాజాగా బయటపెట్టారు. అయితే, ఈ ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

ఫ్లోరిడా ఎవర్‌గ్లేడ్స్‌లోని వలసదారుల నిర్బంధ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. అమెరికా పౌరసత్వం పొందిన కొందరు తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. "వారు మన దేశానికి కొత్త కాదు, చాలా కాలంగా ఇక్కడే ఉంటున్నారు. వారిలో చాలామంది ఇక్కడే పుట్టారు. నిజం చెప్పాలంటే, వాళ్లను కూడా ఇక్కడి నుంచి తరిమికొట్టాలని నేను భావిస్తున్నాను. బహుశా ఇదే మా తదుపరి పని కావచ్చు" అని ఏబీసీ న్యూస్ కథనం ప్రకారం ట్రంప్ వ్యాఖ్యానించారు.

అయితే, తన ప్రతిపాదనకు చట్టపరమైన వెసులుబాటు ఉందో లేదో తనకు కచ్చితంగా తెలియదని ట్రంప్ అంగీకరించడం గమనార్హం. "చట్టపరంగా మాకు ఆ హక్కు ఉందో లేదో తెలుసుకోవాలి. ఒకవేళ ఆ అధికారం ఉంటే మాత్రం, ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఆ పని చేస్తాను. ప్రస్తుతం దానిపైనే మేం దృష్టి సారించాం" అని ఆయన స్పష్టం చేశారు.

ట్రంప్ వ్యాఖ్యలకు కొన్ని వారాల ముందే, ఆయన నియమించిన సహాయ అటార్నీ జనరల్ బ్రెట్ షుమేట్ ఒక మెమో జారీ చేశారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఉన్న కేసుల్లో పౌరసత్వం రద్దు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన యూఎస్ అటార్నీలను ప్రోత్సహించారు. ముఖ్యంగా వేధింపులు, యుద్ధ నేరాలు, మానవ అక్రమ రవాణా, మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన వారిని లక్ష్యంగా చేసుకోవాలని ఆ మెమోలో పేర్కొన్నారు.

మరోవైపు, నేరాలకు పాల్పడ్డారనే కారణంతో, అమెరికా గడ్డపై సహజంగా జన్మించిన లేదా సహజ పౌరసత్వం పొందిన వారిని దేశం నుంచి బహిష్కరించడం రాజ్యాంగంలోని ఎనిమిదో సవరణను ఉల్లంఘించడమే అవుతుందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్రూరమైన, అసాధారణ శిక్షలను ఈ సవరణ నిషేధిస్తుందని వారు గుర్తు చేస్తున్నారు.

వర్జీనియా యూనివర్సిటీకి చెందిన న్యాయశాస్త్ర ప్రొఫెసర్ అమండా ఫ్రాస్ట్ మాట్లాడుతూ, "పౌరసత్వం పొందే ప్రక్రియలో మోసానికి పాల్పడటం లేదా దేశద్రోహం వంటి నిర్దిష్ట సందర్భాల్లో మాత్రమే సహజ పౌరుల హోదాను రద్దు చేయగలరు. అంతేకానీ, సంబంధం లేని నేరాలను కారణంగా చూపి ఒకరి పౌరసత్వాన్ని రద్దు చేసి, వారిని దేశం నుంచి బహిష్కరించడం కుదరదు" అని ఏబీసీ న్యూస్‌కు వివరించారు. ట్రంప్ సందర్శించిన ఈ నిర్బంధ కేంద్రాన్ని, కఠిన వలస విధానాల కారణంగా విమర్శకులు 'అలిగేటర్ అల్కాట్రాజ్' అని పిలుస్తుండగా, ట్రంప్ మాత్రం ఆ వివాదాన్ని పట్టించుకోకుండా తన పర్యటనను పూర్తి చేశారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న బియాస్ నది

మొదటి పేజీ తరువాయి...



ధ్వంసమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఎమ్జర్గ÷న్సీ ఆపరేషన్ సెంటర్ జూన్ 20 నుంచి జులై 2 వ తేదీ వరకూ రాష్ట్రంలో వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఓ నివేదిక విడుదల చేసింది. ఆ నివేదికలో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలను వెల్లడించింది. 'ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు పడటం వంటి వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో 51 మంది మరణించారు. దాదాపు 22 మంది గల్లంతయ్యారు. మండి జిల్లాలో అత్యధికంగా 10 మంది మరణించారు. వర్షాలకు సంబంధించిన ఘటనల్లో 103 మంది గాయపడ్డారు' అని సదరు నివేదికలో వెల్లడించింది. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా పలు జిల్లాల్లో అధికారులు పాఠశాలలను మూసివేశారు. మండి, సిర్మౌర్ జిల్లాల్లోని దాదాపు 250కిపైగా రహదారులను అధికారులు మూసివేశారు. అంతేకాదు 614 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 130 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. ఇక భారీ వర్షాల నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ (ఎఓఆ) రెడ్ అలర్ట్ జారీ చేసింది.



## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

మొదటి పేజీ తరువాయి...

సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడారు. 2026 జనవరి 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభం అవుతుందని తెలిపారు. 28న బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులను గద్దెలపైకి తీసుకొస్తారని, జనవరి 29వ సాయంత్రం చిలుకలగుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దె మీదకు తీసుకొస్తారని తెలిపారు. అదేవిధంగా జనవరి 30వ తేదీన వన దేవతలకు మొక్కులు చెల్లింపులు, జనవరి 31వ తేదీన తల్లుల వన ప్రవేశం ఉంటుందని ప్రకటించారు. అనివార్య కారణాల రీత్యా 2024 జాతర తేదీలను 9 నెలల ముందుగానే ప్రకటించారు.

నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. ఆపై 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు. ఈ జాతరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు కోరుతున్నారు. కాగా.. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతర జరుగుతుంది. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతరను నిర్వహిస్తుంటారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందింది.

## 12 ఏళ్లలో తొలిసారి.. బ్రిక్స్ సదస్సుకు చైనా అధ్యక్షుడు గైర్హాజరు!

మొదటి పేజీ తరువాయి...

అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. ఈ వారం బ్రెజిల్‌లో జరగనున్న బ్రిక్స్ దేశాల వార్షిక సదస్సుకు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరు కావడం లేదు. గత 12 ఏళ్లలో ఆయన ఈ కీలక సమావేశానికి దూరంగా ఉండటం ఇదే మొదటిసారి.

జిన్‌పింగ్ స్థానంలో చైనా ప్రధాని (ప్రీమియర్) లీ కియాంగ్ ఈ సదస్సులో పాల్గొంటారని చైనా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఇటీవల జిన్‌పింగ్ కొంతకాలం పాటు కనబడలేదనే వార్తలు వచ్చిన తరుణంలో ఈ నిర్ణయం వెలువడటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**మోదీ-జిన్‌పింగ్ భేటీకి అవకాశం లేదు**

బ్రెజిల్‌లోని రియో డి జనీరో నగరంలో జులై 5 నుంచి 8 వరకు బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలు జరగనున్నాయి. ఈ సదస్సుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. వాస్తవానికి, గత ఏడాది రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో మోదీ, జిన్‌పింగ్ సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, సుమారు నాలుగేళ్ల విరామం తర్వాత వారిద్దరి మధ్య భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఆ సమావేశంలో పలు ద్వైపాక్షిక అంశాలపై సానుకూల చర్చలు జరగడంతో సంబంధాలు కాస్త మెరుగుపడ్డాయి. తాజా పరిణామంతో ఈసారి మోదీ, జిన్‌పింగ్‌ల భేటీకి అవకాశం లేకుండా పోయింది. బహుశా ఈ ఏడాది చివర్లో చైనాలో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో వీరిద్దరూ కలుసుకునే వీలుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



## అసెంబ్లీలో చర్చకు మేం సిద్ధం

మొదటి పేజీ తరువాయి...

అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే.. ఎందుకు తమపై విమర్శలు చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్కసారైనా రేవంత్‌రెడ్డి ఉండగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా.. రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు. హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే సతీసమేతంగా ఉత్తమ్‌ను విజయవాడ పంపించారని ఆరోపించారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేదని.. అంతమాత్రాన ఆ పార్టీ చచ్చిన పాము అవుతుందా అని ప్రశ్నించారు. చచ్చిన పాము ముచ్చట్లు రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసమే రేవంత్ మాట్లాడుతున్నారన్న ÷ర్ అయ్యారు. బనకచర్లపై మంత్రి ఉత్తమ్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు పిలవలేదని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# తాము చదువుకున్న పాఠశాలలో బోరు వేయించడానికి ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులు

బుద్వేల్, జూల్ 2(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బోరు వేయడానికి పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు. బుధవారం జియాలజీస్ట్ రాజు ను పిలిపించి బోరు పాయింట్ ను చూశారు. 1983-84వ విద్యా సంవత్సరంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు , కృష్ణా రావు, వై.చిన్మయానంద స్వామీ, పుంజాల శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బి.పద్మారావు, జి.నర్సింహ్మల ఆధ్వర్యంలో బోరు పాయింట్ ను చూయించారు. ఆ ప్రాంతంలో త్వరలోనే బోరు వేసి మోటారును బిగించడం జరుగుతుందన్నారు. చిన్న నాడు తాము చదువుకున్న పాఠశాల కు ఏదైన చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. 1983-84 బ్యాచ్ పూర్వ విద్యార్థులందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఎం. సుగుణారెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థి, బీజేపీ నాయకుడు వైశ్రీధర్ తదితరులు పాల్గొన్నారు






## పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలును సన్మానించిన పూర్వ విద్యార్థులు

రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఎం.సుగుణారెడ్డి ని బుధవారం పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు జ్ఞాపిక తో సన్మానించారు. పాఠశాలలో అధనపు గదుల నిర్మాణం, మొక్కలు పెంచడం, కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ ద్వారా పాఠశాల విద్యార్థుల కోసం మరుగుదొడ్లు నిర్మించడం లాంటి పనులను చేయిస్తు అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. పాఠశాల ముఖ ద్వారం గేటు ను స్వంత ఖర్చులతో నిర్మించారన్నారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తాము పూర్తి సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. ఇటీవల పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించిన 1984-85 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల తరపున డాక్టర్ ఎం.సుగుణారెడ్డికి జ్ఞాపిక ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వైశ్రీదర్, వై. చిన్మయానంద స్వామీ, క్రిష్ణారావు, పద్మారావు, శ్రీనివాస్ గౌడ్, నర్సింహ్మా, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డితో దాసరి ఉష,

# గ్రూప్స్ పరీక్షల్లో మహిళా నియామకాల్లో అవకతవకలపై విచారణ చేయాలి

## మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్

రాజేంద్రనగర్,జులై02(ప్రభాత ఉదయం) గ్రూప్స్ పరీక్షలలో మహిళా నియామకాల్లో చోటుచేసుకున్న అవకతవకలపై విచారణ చేయాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.ఈ మేరకు చర్చించేందుకు పెద్దపల్లి నియోజకవర్గం నుంచి కంటెస్టెడ్ ఎమ్మెల్యే దాసరి ఉష,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని పి.కార్తీక్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియామక ప్రక్రియలో పారదర్శకత లోపించిన అంశాలను మాజీ మంత్రికి వివరించి,మహిళలకు అన్యాయం జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...గ్రూప్ 2,3 నియమాల్లో మహిళా నియమాల్లో విచారణ జరపాలని అన్నారు.బాధితులకు న్యాయం చేయాలన్నారు.ఈ సమావేశంలో కొంపల్లి జగదీష్,యాదగిరి, భాస్కర్, మల్లేష్,నేతలు పాల్గొన్నారు.



# వర్షాలకు వరంగల్ నగరంలో నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు!

## ఇబ్బందుల్లో కాలనీవాసులు

## ప్రభుత్వం శాశ్వతపరిష్కారం చేసి వర్షపు నీరు చేరకుండ చూడాలని కోరుతున్న ప్రజలు

వరంగల్ జూలై 2 (ప్రభాత ఉదయం బ్యూరో):వరంగల్ నగరంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్ లోని లేబర్ కాలనీ, హండ్రెడ్ ఫీట్ రోడ్ లో ఉన్న గ్రీన్ సిటీ కాలనీ వర్షపు నీటిలో మునిగిపోయింది. రోడ్లకు ఆనుకొని ఉన్న ప్లాట్లలో నీరు చేరడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో నీరు ప్లాట్లలో నిలుస్తుందని, రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. వర్షపు నీరు రావడంతో కాలనీలో చెరువులను నిత్యావసర వస్తువులు తెచ్చుకోవడానికి కూడా నానా అవస్థలు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు.ప్రతి ఏడాది వర్షాకాలం వచ్చిన సమయంలో నీరు రావడం ఇండ్లు నీళ్లలో మునిగిపోవడం పరిపాటిగా సాగుతూనే ఉంది. వర్షాలు వచ్చినప్పుడు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టడం వర్షపు నీటిని పంపించడం జరుగుతుందని వాపోతున్నారు. ప్రభుత్వాలు మారినప్పటికీ కాలనీల పరిస్థితి మారడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, కార్పొరేషన్ శాశ్వత పరిష్కారం చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.



జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ లో డీఈ గా పనిచేస్తు ఉద్యోగ విరమణ పొందిన సత్యనారాయణ ను సన్మానిస్తున్న ఏఈ రాజేశ్, వర్క్ ఇన్స్ పెక్టర్ లు శ్రీనివాస్, రాజులు

బుద్వేల్, ప్రభాత ఉదయం



ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ నివాసంలో సమావేశమైన కాంగ్రెస్ నాయకులు

# ఈ నెల 4న లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించనున్న కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి


బుద్వేల్, జూలై 2 (ప్రభాత ఉదయం): ఈ నెల 24న లాల్ బహదూర్ స్టేడియంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొననున్న కాంగ్రెస్ గ్రామ స్థాయి అధ్యక్షుల సమ్మేళనం ను విజయవంతం చేయడానికి బుధవారం మైలార్దేవుపల్లి లోని రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ నివాసంలో ఆ పార్టీ నాయకులు సమావేశమైనారు. కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి, చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ ఇంచార్జి, ఎమ్మెల్యే పర్టికారెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు బొంతు రామ్మోహన్ లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జై బాపు. జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో బాగంగా ఈ సమ్మేళనంకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



విద్యుత్ మీటర్ల వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయిన మీటర్లు

# షార్ట్ సర్క్యూట్‌తో ఎగిసి పడ్డ మంటలు

బుద్వేల్, జూలై 2(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్‌రీడ లో నివాసం ఉండే హనుమంతావు అనే వ్యక్తి ఇంట్లో విద్యుత్ మీటర్లు ఉండే చోట షార్ట్ సర్క్యూట్ వచ్చి మీటర్లతో పాటు ఆ పరిసరాలలో ఉన్న వస్తువులన్ని కాలిపోయాయి. ఒక్క సారిగా మంటలు ఎగిసి పడటం తో హనుమంతురావు ఇంట్లో నివాసం ఉండే వారు బయటకు పరుగులు తీశారు. ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా, వారు వచ్చి మంటలను అర్పివేశారు.



పుష్పాల కృష్ణమూర్తి కి నియామక పత్రాన్ని అందచేస్తున్న జల్ పల్లి నరేందర్

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడుగా పుష్పాల క్రిష్ణమూర్తి

బుద్వేల్, జూల్ 2(ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీ సెల్ సెల్ అత్తాపూర్ డివిజన్ "అధ్యక్షుడుగా అత్తాపూర్ కు చెందిన పుష్పాల క్రిష్ణమూర్తి నియమితులైనారు. బుధవారం ఆయనకు కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్ పల్లి నరేందర్ సమక్షంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు పి.పెంటయ్య, అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డిలు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పుష్పాల క్రిష్ణమూర్తి మాట్లాడుతూ, అత్తాపూర్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనకు పదవి ఇచ్చిన నాయకులకు, సహకరించిన వారికి, అత్తాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు సదా రుణపడి ఉంటానన్నారు.



# బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

## ఎంపీ డీకే అరుణ

## జూరాల పర్యటనకు ముందే ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడిన ఎంపీ డీకే అరుణ

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై2 (ప్రభాత ఉదయం)జూరాల పరిస్థితి, దిగువన బ్రిడ్జి నిర్మాణ ఆవశ్యకతను డీకే అరుణ వివరించారు. బ్రిడ్జి లేకపోవడం వల్లే డ్యాంకు కూడ ఇబ్బంది ఉన్నదని వివరించిన ఎంపీ జూరాల డ్యాం స్థితిగతుల గురించి, డ్యామ్ సేఫ్టీ, మెయింటెనెన్స్ తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మంత్రి పర్యటనకు ముందే ఉత్తమ్ కుమార్ రెడ్డికి డీకే అరుణ వివరించారు. కొన్ని ఏళ్ల నుంచి బ్రిడ్జి పెండింగ్ లో ఉన్నదని దానిని వెంటనే మంజూరు చేయాలని కోరారు.

మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ కోరిక మేరకు బ్రిడ్జి మంజూరి


ఆర్ అండ్ బి శాఖ ద్వారా మంజూరు చేయించడం పట్ల బ్రిడ్జి పనులు జరుగుతాయో లేదో అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి. ఇరిగేషన్ శాఖ ద్వారా మంజూరు చేయించి ఉంటే బాగుండేదని అభిప్రాయం కూడా వ్యక్తం అవుతున్నది. ఏది ఏమైనా ఇదివరకులా కాకుండా వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని డీకే అరుణ కోరారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

బుద్వేల్, జూలై 2(ప్రభాత ఉదయం) : తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి 21 తులాల బంగారం, లక్ష రూపాయల నగదును దోచుకెళ్లారు. ఈ సంఘటన రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ క్రిష్ణానగర్ లో బుధవారం తెల్లవారు జామున వెలుగు చూసింది. వివరాలు ఈ విధంగా ఉన్నారు. ... హైదరూడ క్రిష్ణానగర్ లో కె. నవీన్, స్వప్న లు నివాసం ఉంటారు. వారి కుమారుని పుట్టినరోజు ఉంటే మంగళవారం లింగంపల్లి లో ఉండే స్వప్న తల్లిగారింటికి వెళ్లారు. అక్కడ పుట్టిన రోజు జరుపుకున్నాక సాయంత్రం ఇంటికి వద్దామనుకుంటే వర్షం పడటంతో అక్కడే ఉం డి పోయారు. బుధవారం ఇంటికి రాగా ఇంటి తలుపు తాళాలు పగులగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా బెడ్ రూమ్ అంతా చిందరవందరంగా ఉంది. బీరువా తాళాలు విరగొట్టి ఉన్నాయి. బీరువాలో దాచిన 21తులాల బంగారం కనిపించలేదు. ఇంట్లో దాచిన లక్ష రూపాయలు కూడా పోయాయి. దీంతో వారు రాజేంద్రనగర్ పోలీసులకు పిర్యాదు చేశారు. క్రైం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




వివరాలు వెల్లడిస్తున్న స్వప్న



స్వప్న ఇంట్లో చిందర వందరగా పడి ఉన్న సామాన్లు

### ఉప్పర్ పల్లి లో....

ఉప్పర్ పల్లి లో నివాసం ఉండే అనితా జాదవ్ మంగళవారం ఇంటికి తాళం వేసి బంధువుల ఇం టికి వెళ్లింది. తిరిగి బుధవారం ఇంటికి వచ్చే సరికి ఇంట్లో దాచిన తులం బంగారం, రూ.20వేలు కనిపించలేదు. ఆమె రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ధర్యాప్త చేస్తున్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



### ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై2(ప్రభాత ఉదయం) అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మండల వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల ప్రొసిడింగ్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగిందన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, రూ.500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్లుష 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రైతు రుణమాఫీ, రైతు బంధు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అందించడం జరిగిందన్నారు. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు సొంత ఇంటి లేక కూలి గుడిసెలో నివసిస్తున్న వారికి ప్రభుత్వము దూర దృష్టితో ఆలోచించి ఐదు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లును కట్టించి ప్రతి ఒక్క పేద ప్రజల సొంతింటి కలను ఇందిరమ్మ ఇల్లు తోనే సాధ్యమవుతుందని తెలిపారు. గద్వాల నియోజకవర్గ లో మొదటి విడతగా 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఇందులో గద్వాల మండలానికి 303 ఇండ్లను కేటాయించడంతో ఇల్లు లేని పేద ప్రజలకు ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నారు. ఎవరికీ మధ్యవర్తి లేకుండా ప్రభుత్వము నుంచి వచ్చే డబ్బులను వారి ఖాతాలోని జమ కావడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఇండ్లు వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా సాయ శక్తుల కృషి చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేసి ప్రతి రంగంలో మహిళలకు అవకాశం కల్పించడం జరుగుతుందని,అదేవిధంగా ప్రతి ఒక్క వ్యాపార సంస్థలను కూడా మహిళలకు భాగస్వామ్యం చేస్తూ మహిళలు కూడా పురుషులతో సమానంగా ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం మహిళా శక్తి వంటి ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసి ప్రభుత్వం అహర్నిశలు మహిళల అభ్యున్నత కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరు కూడ ఆందోళన పడాల్సిన అవసరం లేదు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ , జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి , పటేల్ ప్రభాకర్ రెడ్డి రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, రాజారెడ్డి మాజీ జడ్పిటిసి రాజశేఖర్, పీఏసిఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, నాయకులు గోపిరెడ్డి , మహేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చక్రధర్ , మజీద్, అశోక్ రెడ్డి, సత్య రెడ్డి, రంగన్న, నీలేశ్వర్ రెడ్డి, వెంకట్ రాములు, లక్ష్మీకాంత్ రెడ్డి, నర్సింహులు ,హనుమంత్ రెడ్డి , గోపాల్, సత్యనారాయణ, కృష్ణ, శ్రీనివాసులు ,పూదూరు శ్యామ్, కేశవ్ రెడ్డి నరేందర్ రెడ్డి, గుర్రం సూరి, మన్యం, జగన్మోహన్ రెడ్డి, కృష్ణ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటిని వెంట వెంటనే తొలగించాలి

### కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, జూలై 2(ప్రభాత ఉదయం)ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఆల్విన్ కాలనీ డివిజన్ షంషీగూడ పరిధిలోని ఇంద్రహిల్స్ కాలనీలో రోడ్డు పైన వరదనీరు చేరి ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా సమస్యను కార్పొరేటర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు మీద నిలిచిన వర్షం నీరును వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే సీసీ రోడ్డు మంజూరై ఉంది కాబట్టి త్వరలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, వెంకట్ నాయక్, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, నరసింహులు, సిద్దయ్య, సత్యనారాయణ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జలమండలిలో 53 ఉద్యోగుల పదవి విరమణ



పదవి విరమణ చేసిన ఉద్యోగులను సన్మానించిన జలమండలి డైరెక్టర్ ( పర్సనల్) మహమ్మద్ అబ్దుల్ ఖాదర్,సీజీఎం సురేష్

### ఉద్యోగ విరమణ చేసిన వారికి సన్మానం చేసిన అధికారులు

ఖైరతాబాద్,జులై02(ప్రభాత ఉదయం) జలమండలిలో వివిధ హోదాల్లో పనిచేసిన 53 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేశారు.బోర్డు పరిధిలోని పలు డివిజన్లలో పనిచేసిన వారంతా..గత నెల 30న పదవీ విరమణ పొందారు.ఇందులో ముగ్గురు డిప్యూటీ జనరల్ మేనేజర్లు,ముగ్గురు సీనియర్ ఆఫీసర్లలతో పాటు మరో 47 మంది వివిధ హోదాలో పనిచేశారు.వీరందర్నీ ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు,సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యుటీ వంటి ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి డైరెక్టర్ ( పర్సనల్) మహమ్మద్ అబ్దుల్ ఖాదర్,సీజీఎం సురేష్,జీఎం సరస్వతి,ఉద్యోగులు పాల్గొన్నారు.

## లింక్‌ను క్లిక్ చేయగా ఖాతాలోని డబ్బులు మాయం!

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై2 (ప్రభాత ఉదయం)పీఎం కిషాన్ పేరిట వచ్చిన ఏపీకే ఫైల్ క్లిక్ చేసి ఖాతాలోని డబ్బు పోగొట్టుకున్న ఘటన గట్టు మండలంలో చోటుచేసుకుంది. గట్టు ఎస్ఐ కేటి మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గట్టు మండల కేంద్రానికి చెందిన కత్రి లక్ష్మణ్ కు గుర్తు తెలియని వ్యక్తులు పీఎం కిషాన్ డబ్బులు జమ కావాలంటే యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోవాలని సూచించాడు. ఖాతాదారుడి వాట్సాప్ కు ఓ లింక్ పంపాడు. లక్ష్మణ్ దాన్ని క్లిక్ చేయగా ఆధార్ అనుసంధానం మెసేజ్ వచ్చింది. దీంతో ఆధార్ నంబర్‌ను లింక్ చేశాడు. ఆతర్వాత స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా ఖాతా నుంచి రూ.,64,500 డెబిట్ అయినట్లు బాదితుడి సెల్బ కు మెసేజ్ వచ్చింది. తన డబ్బును సైబర్ నేర గాళ్లు తస్కరించారని గ్రహించిన లక్ష్మణ్ బుధవారం గట్టు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.




పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

### ఏపీకే ఫైల్స్, లింక్‌లు డౌన్‌లోడ్ చేయొద్దు

గద్వాల: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏపీకే ఫైల్స్, లింక్‌లను ఎవరూ ఓపెన్/డౌన్‌లోడ్ చేయరాదని గట్టు ఎస్ఐ కేటి మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వాట్సాప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా PM Kisan Yojana కు బదులుగా PM KISHAN YOJAN A.apk పేరిట మాల్‌వేర్‌తో కూడిన ఆం డ్రాయిడ్ ప్యాకేజీ కిట్ (ఏపీకే) ఫైల్‌ను పం పుతున్నారని,దాన్ని ఓపెన్ చేస్తే, యూనిక్ ఐడీ కోసం రిజిస్ట్రేషన్ చేయగానే మొబైల్ ఫోన్ హ్యాకింగ్‌కు గురవుతుందని చెప్పారు. సై బర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపిన లింక్‌లు,డాక్యుమెంట్లు,ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయవద్దన్నారు. ఫోన్‌లను హ్యాక్ చేసి వారి వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ డేటా, ఫొటోలు, డాక్యుమెంట ను దొంగలించి ఆర్థిక నష్టానికి గురి చేస్తారని వివరించారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

### జిల్లా నోడల్ అధికారి హృదయ రాజ్

### గెస్ట్ ఫ్యాకల్టీ దరఖాస్తు ఆహ్వానం




గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై2 (ప్రభాత ఉదయం) ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టు నందు ఒకేషనల్ విభాగంలో గెస్ట్ ఫ్యాకల్టీ MLT సబ్జెక్టులో బోధించడానికి. ఎం డి. పాథాలజీ/ మైక్రోబయాలజీ/బయోకెమిస్ట్రీ/ డిసిపి,ఎం. ఎస్.సి. మైక్రోబయాలజీ/ బయో కెమిస్ట్రీ / ఎంఎల్‌టి, బి. ఫార్మసీ/ఎంఎస్సీ జెనెటిక్స్,ఎంబిబిఎస్/ ఎంబిబిఎస్ (హెూమ్)/ బిహెచ్ఎంఎస్, పీజీడీ. క్లినికల్ బయోకెమిస్ట్రీ., అర్హత కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు.02-07-2025 నుండి 05-07-2025 శనివారం వరకు ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కార్యాలయం లో విద్యార్హతలకు సంబంధించిన జిరాక్స్ కాపీలను దరఖాస్తు ఫారంకు జతచేసి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల లోపు సమర్పించగలరని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి హృదయ రాజ్ తెలిపారు.



## గట్టు ఎత్తిపోతల పథకానికి అధిక నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలి

### యాసంగి కొనుగోలు చేసిన వరి ధాన్యానికి బోనస్ అందించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై2 (ప్రభాత ఉదయం) గత ప్రభుత్వ హయాంలో నిర్మాణానికి పనులు ప్రారంభించిన గట్టు ఎత్తిపోతల పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.గోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం కేటి దొడ్డి మండల కేంద్రంలో రైతులతో కలిసి విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. సాగుకు నీరు లేక గట్టు మండలం కరువు కాటకాలతో అలమటిస్తుందని, గట్టు ఎత్తిపోతల పథకాన్ని సకాలంలో పూర్తి చేస్తే సాగుకు నీరందతుందన్నారు. ఈ పథకం ఆయకట్టు కింద 33 వేల ఎకరాలకు నీరు పారే అవకాశం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలల్లో ఇచ్చిన హామీని నెరవేరాలంటే గట్టు ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించాలన్నారు. అదే విధంగాయాసంగిలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన ప్రభుత్వం నేటికీ బోనస్ రైతు ఖాతాలలో బోనస్ డబ్బులు జమ చేయలేదన్నారు. ప్రభుత్వం తక్షణ మే వరి ధాన్యాన్ని కి బోనస్ వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి వంగవీటి మోహన రంగా

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, జూలై 2(ప్రభాత ఉదయం)అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి వంగవీటి మోహన రంగ అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. జులై 4వ తారీఖున స్వర్గీయ వంగవీటి మోహన రంగా 78వ జయంతి సందర్భంగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ని కెపిహెచ్బి టెంపుల్ బస్టాప్ వద్ద జరిగే వంగవీటి మోహన్ రంగా జయంతి కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాపు సంఘం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు భరత్ కుమార్, రంగమోహన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, గంధం రాజు, పృథ్వీ, పున్నారావు, పాపారాయుడు, పి ఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



పూడికతీత పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

## పూడికతీత పనులను కృతజ్ఞతిన పూర్తి చేయాలి

### కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి, జూలై 2(ప్రభాత ఉదయం) వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందుల గురికాకుండా నాలాల పూడికతీత పనులు సత్వరమే చేపట్టాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం స్పందించి డివిజన్ పరిధి లోని కళ్యాణి నగర్ లో బకెట్ క్లీనింగ్ మెషిన్ తో పూడికతీత పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వయంగా సందర్శించి జరుగుతున్న పూడికతీత పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జె.చంద్రపాల్, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, సింగజోగి రామేశ్వర్, మహేందర్ రెడ్డి, యం.సుధాకర్, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608